కర్నూలు | నంద్యాల
వార్త
19 ఆగస్టు , 2022 శుక్రవారం పేజీలు 4

# నంద్యాల జిల్లా ఆసుపత్రిలో వింత పద్ధతులు..

## - అధార్ లేదంటే వైద్యం అందనట్టే -అష్టకష్టాలు పడుతున్న రోగులు



**నంద్యాల హాస్పటల్, ఆగష్టు 18, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ప్రభుత్వాసుపత్రిలో అధార్‌లేదంటే వైద్యం లేదంటున్నా ఆసుపత్రి సిబ్బంది. అధార్ ఉన్నవారికి మాత్రమే వైద్యం ఉంటుందని ఆసుపత్రికి వచ్చిన రోగులకు సిబ్బంది తెలిపారు. నంద్యాల జిల్లా అసుపత్రికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వైద్యం కోసం ప్రతిరోజు వేల మంది వస్తుంటారు. జిల్లా అసుపత్రిలో రెండే ఓపి కౌంటర్లు ఉండడం గమనార్హం. రెండు ఓపి కౌంటర్ల ద్వారా అసుపత్రి సిబ్బంది కాలం గడిపేస్తున్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు క్యూలో నిలుచోలేక ఉన్నరోగం కంటే లేనిరోగం కొనుక్కోని తెచ్చుకున్నచందగా ఉంది. అష్టకష్టాలు పడుతూ వైద్యుల వద్దకు వెళ్లిన రోగులు మందులు అడగా వైద్యుల నుంచి సమాధానం ఈ అసుపత్రిలో సరిపడా మందులు లేవని బయట కొనుక్కోవాలని చెప్పడంతో రోగులు అశ్చర్యానికి గురవుతున్నారు. అసుపత్రి సూపరింటెండెంట్ జిల్లా అసుపత్రిలో అన్నివసతులున్నాయని ఉపన్యాసాలకు మాత్రమే పరిమితం అవుతున్నారు. ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగుల పట్ల సిబ్బంది మరింత నిర్లక్ష్యంగా వ్యవహారిస్తు వారి సహనాన్ని పరిక్షిస్తున్నారు. అనారోగ్యంతో ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు కొత్త పద్దతులతో బెంబేలెత్తుతున్నారు. అధార్‌లేనిదే వైద్యం అందదని అసుపత్రి సిబ్బంది చెప్పడంతో అక్కడికి వచ్చిన ముందే అనారోగ్యంతో వస్తుంటారు వారి పరిస్థితి వర్ణణాతీతంగా ఉంటుందని వాపోతున్నారు. పాలకులు, అధికారులు స్పందించి జిల్లా ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు ప్రతినిత్యం వైద్యం అందేలా చూడాలని ఓపి కౌంటర్లు పెంచి మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

# పనుల పురోగతిపై..
## ప్రతి రోజు సమీక్షించాలి

**: పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ కలెక్టర్‌లతో సమీక్ష..**

**కర్నూలు, ఆగస్టు 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపడుతున్న రైతు భరోసా కేంద్రాలు,గ్రామ సచివాలయాలు, వైయస్సార్ హెల్త్ క్లినిక్స్, డిజిటల్ లైబ్రరీలు తదితర భవన నిర్మాణపు పనులపై జిల్లా కలెక్టర్లు నిత్యం సమీక్షించాలని, ఆ దిశగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ శాఖ కమీషనర్ కోన శశిధర్ కలెక్టర్లను ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపడుతున్న నిర్మాణపు పనులపై గురువారం జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం, సాయంత్రం చేపట్టిన పనుల పురోగతిని సంబంధిత అధికారుల నుండి జిల్లా కలెక్టర్లు సమీక్షిస్తూ ఉండాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దీనిపై ప్రత్యేక దృష్టి సారించారని, కావున కలెక్టర్లు, అధికారులు మరింత ప్రత్యేక శ్రద్ధ వహించి పనులను త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. పనుల్లో జాప్యం ఉండరాదన్నారు . జల్ జీవన్ మిషన్ పనులు మరింత వేగవంతం కావాలన్నారు. కర్నూలు కలెక్టరేట్ నుంచి పాల్గొన్న జిల్లా కలెక్టర్ పి కోటేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్య భవనాల నిర్మాణ పురోగతిపై తరచు సమీక్షలు నిర్వహిస్తున్నామని, పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, డ్వామా పిడి అమర్ నాథ్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి నాగరాజు నాయుడు, పంచాయతీ రాజ్ శాఖ ఎస్ ఈ సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



దేశ ప్రజలకు అవసరమైన ఆహార పదార్థాలను పండిస్తున్న రైతులకు మాత్రం ఆర్థాకలితో అలమటిస్తున్నారు. ప్రజల కడుపు నిండ తిండిని పెడుతున్న అన్నదాతకు వ్యవసాయ సాగు కష్టాలు తప్పడం లేదు. వ్యవసాయసాగు కోసం పెట్టుబడి కోసం చేసిన అప్పులు చెల్లించలేక అవస్థలు పడుతున్నారు. సంవత్సర కాలంలో కష్టపడి పండించిన పంటలను అమ్ముకోవడం కూడ అన్నదాతలకు గగనంగా మారింది. పెట్టిన పెట్టుబడులు రాక, చేసిన అప్పులు చెల్లించే మార్గం కనిపించక రైతన్నలు దిక్కులు చూస్తున్నారు. కాయకష్టం చేసి పండించిన పంటలకు గిట్టుబాటు ధరలకు లేక అప్పుల పాలై రైతన్నలు దిక్కులు చూస్తున్నారు. రైతులకు సాయంగా నిలవాల్సిన కూరగాయల సాగు కూడ కష్టసాధ్యంగా మారి గిట్టుబాటు ధరలు లేక పండించిన పంటను బజారు పాలు చేస్తున్నారు. గతంలో సిరులు కురిపించిన టమోట నేడు రైతుల పాలిట యమపాశంగా మారింది. టమోటకు సరైన ధర రాక రైతులు కన్నీరెడుతున్నారు.

**ప్యాపిలి, ప్రభాతవార్త :**



• వివరాలు 2లో

- ధర లేక పారవేస్తున్న రైతులు
- మార్కెట్‌లో తగ్గిన టమోట ధరలు
- బజారు పాలవుతున్న టమోట
- టమోట మార్కెట్‌లో దళారులదే రాజ్యం
- కష్టాల కోలిమిలో టమోట రైతులు
- ఆదుకోవాలని అన్నదాతల వేడుకోలు

# రైతుకంట.. కన్నీరు..!



# ఆనందాల కలయిక.. శ్రీకృష్ణతత్వం

- ముకుందా..ముకుందా..కృష్ణ !
- వందే జగద్గురుమ్..
- నేడు శ్రీకృష్ణ జన్మాష్టమి..
- చిన్నికృష్ణుని పాదాలు, చిన్నారి వేషాలు..



"“సొగసైన శిఖి పింఛం..వేణువు గీతం.. నల్లనయ్య రూపం.. అల్లరి అపురూపం.. చిలిపిచేష్టలతో గారడీ.. గోపకాంతలను ఆట పట్టించడం.. గోవులను మేపడం గోకులాన్ని పాలించడం.. జీవకోటి చేతి తోలుబొమ్మలే అని చాటిన గోపాలకృష్ణా..నందనందనా.. నవనీతచోరా.. బృందావనమాలి రారా.. మా ఇంటికి ఒకసారి అంటూ కృష్ణాష్టమి పర్వదినాన భక్తులు వెన్నదొంగకు స్వాగతం పలుకుతున్నారు”"..

**కోసిగి, ప్రభాతవార్త :**

“శ్రీకృష్ణుడు..అనే పేరు వినిపించగానే చిలిపితనం..ధీరోదాత్తత, రాజకీయ చతురత, ధర్మకర్తవ్య నిరతి గుర్తుకు వస్తాయి.. ఇంతటి విభిన్నమైన జీవన గమనం గల పాత్ర పురాణాలలో మరేది కనిపించదంటారు పెద్దలు.. అష్టమి నాడు కష్టాల మధ్య పుట్టి చిన్న గ్రామంలో పెరిగి.. మహాయుద్ధం కురుక్షేత్రంలో ప్రధాన పాత్ర పోషించారు. శ్రీకృష్ణుని జన్మదినం దేశమంతటా నేడు నిర్వహించనున్నారు”..

మన దేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయం..ఇక్కడ పురాణాలు, ఇతిహాసాలుకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ముఖ్యంగా మహాభారతం.. అంతకు మించి అందులోని భగవద్గీతలను ఎంతో పవిత్రంగా ఆరాధిస్తారు. ఆయన భారత, భాగవతాలు రెండింటిలోనూ ప్రధాన పాత్ర వహించారు. అందుకే దశావతరాలలో కూడా కృష్ణావతరానికి ఎంతో విశిష్టిత ఉంది..రాముడిగా సున్నిత మనస్కుడై సచ్చీలత, ధర్మపాలనలతో లోకానికి ఆదర్శంగా నిలిచారు. కృష్ణునిగా రాజకీయ దురంధరునిగా, మంత్రాంగ నిపుణునిగా, లీలామానుష వేషదారిగా నేడు మనం పాటిస్తున్న అన్ని ధర్మాలను ఆనాడే తెలియజెప్పారు..భారత, భాగవతాలలో శ్రీకృష్ణుడు లీలల ద్వారా లోకానికి ధర్మాన్ని సాక్షాత్కరింపజేసారు.. ద్వాపర యుగంలో శ్రీమహావిష్ణువు కృష్ణుడిగా అవతారం దాల్చినట్లు పురాణాలు తెలుపుతున్నాయి..

# ప్రతికార్యకర్త కుటుంబానికి అండగా ఉంటాం

**- మాజీ ఎమ్మెల్యే బుడ్డా**

**బండిఆత్మకూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త:** మండలంలోని అయ్యవారి కోడూరు గ్రామంలో ఇటీవల రైలు ప్రమాదంలో మరణించిన పసుపుల యుసుప్ కుటుంబాన్ని గురువారం శ్రీశైలం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బుడ్డారాజశేఖర్‌రెడ్డి పరమార్శించారు. అనంతరం గ్రామంలో పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న చౌటిపల్లె సిద్దయ్య ఇంటికి వెళ్లి ధైర్యం చెప్పారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన బోయ కంబయ్య ఇంటికి వారి కుమారులు రాము, రామనాయుడును కలిసి వారి కుటుంబానికి టిడిపి పార్టీ అన్నివిధాలుగా అండగా ఉంటుందని తెలిపారు. ఈసందర్భంగా బుడ్డా మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతికార్యకర్త కుటుంబానికి అండగా ఉంటుందని వారికి ఏ సమస్య వచ్చినా ముందుండి నడిపించేది ఒక్క టిడిపి పార్టీనే అన్నారు. ఈకార్యక్రమంలో శ్రీశైలం నియోజకవర్గం తెలుగుయువత అధ్యక్షులు బొల్లవరం మల్లేశ్వర్‌రెడ్డి, లాయర్ కృష్ణారెడ్డి, బుగ్గరాముడు, జాకీర్‌ఖాన్, వైవి సుబ్బారెడ్డి, బారెడ్డి మోహన్‌రెడ్డి, దేరెడ్డి చిన్న శంకర్‌రెడ్డి, మిడుతూరు జయరామిరెడ్డి, బొల్లవరం శ్రీనివాసరెడ్డి, చౌటిపల్లె శివశంకర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఇద్దరు సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌లకు మెమోలు జారీ..

**- సచివాలయ ఉద్యోగులపై సోషల్‌మీడియాలో హల్..చల్**

**నంద్యాల విద్య, ఆగష్టు 18, ప్రభాతవార్త:** నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో నూతనంగా చేరిన మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి గత కొద్దిరోజుల క్రితం అవినీతిపై బ్యానర్ ఏర్పాటు చేసి 14400కు ఫిర్యాదుచేయాలని చెప్పారు. దీంతో మున్సిపల్ కార్యాలయంలో అవినీతి అధికారుల గుండెల్లో గుబుల మొదలైంది. అవినీతిని ప్రక్షాళనచేయాలనే సంకల్పంతో కమిషనర్ ముందుకు కొనసాగడం ప్రజలు హార్షించదగ్గ విషయం అయితే గతకొద్ది రోజుల నుంచి మున్సిపల్ కార్యాలయంలో రోజు రోజుకు పరిస్థితులు అనేక పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. మొదటిగా సచివాలయ ఉద్యోగుల జీతాల విషయంలో అధికారులకు మెమోలు జారీచేయగా వాటిని తిరస్కరించడం విషయం ఎమ్మెల్యే దృష్టికి, అనంతపురం ఆర్‌డి కార్యాలయానికి చేరడంతో కొంతవరకు సద్దుమణిగినట్టు కనిపించింది. మరసటిరోజు టౌన్‌ప్లానింగ్ డిపార్టుమెంటులో రూ. 7 కోట్ల గోల్‌మాల్ వ్యవహారం, 14 శాతం ప్రభుత్వానికి చెల్లించాల్సిన సొమ్మును అధికారులే నొక్కేశారంటూ న్యాయవాది



రామకృష్ణ కమిషనర్‌కు అధారాలతో సహా ఫిర్యాదుచేశారు. గురువారం ఉదయం సోషల్‌మీడియాలో మున్సిపల్ సచివాలయ ఉద్యోగుల సంబంధించి ఒక్కొక్కరు రూ.700 లు ఇవ్వాలంటూ వాయిస్ మెసెజ్ హల్‌చల్ చేసింది దీంతో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి ఇద్దరు వెల్ఫేర్ సెక్రటరీలకు మెమోలు జారీచేశారు. ప్రభుత్వం సచివాలయ సిబ్బంది రెగ్యులర్ చేయడంలో ఒక్కొక్క సెక్రటరీ నుంచి రూ.700 లు వసూలుచేశారని ప్రచారమాధ్యమాల్లో సాక్షాధారాలతో ప్రచురించడంతో వారిదదరికి మెమోలు జారీ అయ్యాయి. నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో ప్రతివిభాగంలోను అవినీతి తాండవం చేస్తుందని అరోపణలు వినిపిస్తున్నాయి. భవిష్యత్తులో మున్సిపల్ కార్యాలయ విషయాలు మరెన్నో బయటకు వచ్చే అవకాశాలున్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ కార్యాలయాన్ని ప్రక్షాళన దిశలో చేపట్టి అవినీతి అధికారుల భరతం పడతారని పట్టణ ప్రజలు అశిస్తున్నారు.

# చంద్రబాబును కలిసిన టి.డి.పి.నాయకులు..



**నందికొట్కూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త:** తెలుగుదేశం అధినేత మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడును గురువారం నంద్యాల పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి, నియోజకవర్గం టి.డి.పి. అధికార ప్రతినిధి డా.కాకరవాడ చిన్న వెంకటస్వామి కలిసారు. ఈ సంధర్భంగా చంద్రబాబు వారితో నియోజకవర్గంలో కమిటీలు, సభ్యత్వాల, గురించి చర్చించారు. ప్రభుత్వ చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రల్లోకి తీసుకెళ్ళాలని, అందరిని కలుపుకొని ముందుకు వెళ్ళాలని పలు అంశాలపై చర్చించినట్లుగా వారు తెలిపారు.

# రూ.10 కోట్లకు ఎరువుల వ్యాపారి ఐపి ?

**నందికొట్కూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త:** పట్టణంలో ఫర్టిలైజర్స్ మరియు ఫెస్టిసైట్స్ వ్యాపారం నిర్వహిస్తున్న ఓ వ్యాపారి రూ.10 కోట్లకు ఐ.పి.కి రంగం సిద్ధం చేసుకున్నట్లుగా ప్రచారం ఊపు అందుకుంది. గత కొన్ని ఏళ్ళుగా ఎరువుల వ్యాపారం చేస్తు మంచి పేరు తెచ్చుకున్న వ్యక్తి హఠాత్తుగా వ్యాపారంలో తీవ్ర నష్టం వచ్చిందని కొద్ది రోజులుగా కనపడక పోవడంతో అనుమానాలు వ్యక్తం అయ్యాయి.వ్యాపారం కోసం అందిన చోటల్లా లక్షల్లో అప్పు చేయడంతో అవి తీర్చే మార్గంలేక ఐ.పి. సిద్ధమయినట్లుగా, రెండు మూడు రోజులలో ఐపి నోటీసులు వచ్చే అవకాశం ఉందని పట్టణంలో తీవ్రంగా చర్చించుకుంటున్నారు.

# కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో వైకాపా పాలనతో అప్పుల కుప్ప..!

- కాంగ్రెస్ బలోపేతం కోసం జోడో యాత్రకు సెప్టెంబరు 7న శ్రీకారం
- రాష్ట్ర డిసిసి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి



**ఆలూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త :** కేంద్రంలో బిజెపి,రాష్ట్రంలో వైకాపా పార్టీలు అవలంభిస్తున్న పాలనతో అటు దేశం,ఇటు రాష్ట్రం అప్పుల కుప్ప..గా మారిందని రాష్ట్ర పిసిసి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసి రెడ్డి,పిసిపి అధ్యక్షులు, మాజీ మంత్రి శైలజా నాథ్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని ఉమా కళ్యాణమండపంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిప్పగిరి లక్ష్మీనారాయణ అద్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 1948 నుండి 2014వరకు 64సం॥ల కాలంలో 13మంది ప్రధానమంత్రులు పాలించిన సమయంలో దేశం అప్పు రూ.46లక్షల కోట్లు ఉంటే కేవలం 8సం॥ల ఒకేఒక్క ప్రధాని పాలనలో దేశంలో అప్పు రూ.109లక్షల కోట్లకు పడగలెత్తిందని వారు మండిపడ్డారు. ఆ అప్పు దేశ అభివృద్ధికా..లేక సొంత అభివృద్ధికా..అని ఎద్దేవ చేశారు. దేశంలో బిజెపి పార్టీ చేసిన అప్పుతో ప్రస్తుతం ఒక సాధారణ కుటుంబంలోని 6మంది సభ్యులపై ప్రతిఏటా రూ.6లక్షలుపైగా అప్పు మోపిన పార్టీ బిజెపి పార్టీదేనని ఆరోపించారు. ఆదానీ,అంబానీలతో కలిసి దేశాన్ని కార్పొరేటర్ల చేతిలో తాకట్టు పెడుతున్నారని అలాంటి పరిస్థితుల్లో దేశాన్ని రక్షించాలంటే కాంగ్రెస్ పార్టీకే ప్రజలు తిరిగి పట్టం కట్టాలని వారు కోరారు. కాంగ్రెస్ కేంద్ర కమిటీ ఆద్వర్యంలో సెప్టెంబరు 7వ తేదీ నుండి కర్ణాటకలోని డి ఇరేహాలు గ్రామం నుండి అనంతపురం, కర్నూ లు, రాయదుర్గం, ఆలూరు, ఆదోని, మంత్రా లయం మీదుగా నాలుగురోజుల పాటు రాహుల్ గాంధీ యాత్ర కొనసాగుతుంద న్నారు. కావున కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారత్ జోడో యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా అధ్యక్షులు సుధాకర్‌బాబు, ఆలూరు అసెంబ్లీ ఇంచార్జ్ డిఎస్ భాషా,ఆదోని కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీలకంతప్ప, యువ నాయకులు దిలీప,వినోద్‌కుమార్,చిప్పగిరి గోవిందు తదితరులున్నారు.

# శ్రీశైలం విద్యుత్‌కేంద్రాల్లో 32 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి

## : 7 గేట్లతో కొనసాగుతున్న నీటివిడుదల

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు18, ప్రభాతవార్త :** శ్రీశైలం కుడి,ఎడమ గట్టు రెండు జలవిద్యుత్ కేంద్రాల్లో గడచిన ఇరవై నాలుగు గంటల్లో జెన్-కో అదికారులు 32.138 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తిని గావించి గ్రిడ్‌కు అందించారు.కాగా జలశయంకు వచ్చిచేరుతున్న వరద నీటిని వినియేగించుకోని రెండు విద్యుత్ కేంద్రాల్లో 13 యూనిట్ల ద్వార పూర్తి స్థాయిలో ఉత్పత్తిని చేసారు.అదే విధంగా శ్రీశైలం రిజర్వయర్‌కు వచ్చిచేరుతున్న వరద నీరు తగ్గుముఖం పట్టడంతో 3 రెడియల్ క్రస్ట్‌గేట్లను జలవనరులశాఖ అదికారులు మూసివేశారు.ఈ నేపథ్యాంలోనే అదికారులు గురువారంనాడు జలశయం ఇంజనీర్లు 7 గేట్లను 10 అడుగుల ఎత్తు వరకు మాత్రమే ఉంచి క్రస్ట్‌గేట్ల నుండి దిగువకు 1,94,922 క్యూసెక్కుల నీరు సాగర్‌కు విడుదల చేయడం జరుగుతుంది. గంగమ్మ ఉధృతిని పసిగట్టిన జలశయం ఇంజనీర్లు వచ్చిచేరుతున్న నీటిని అంచన వేసుకుంటూ శ్రీశైలం రెడియల్ క్రస్ట్‌గేట్ల నుండి నీటిని విడుదల చేయడం జరుగుతుంది.ఈక్రమంలోనే శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్లను తేరచి స్పిల్ వే ద్వారా 2,29,874 క్యూసెక్యుల నీరు, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 29,801 క్యూసెక్యుల నీరు, సుంకేసుల నుండి 33,656 క్యూసెక్యుల నీరు, మొత్తం 2,93,213 క్యూసెక్యుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది. శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. శ్రీశైలం రిజర్వయర్ గురువారం సాయంత్రం 3గంటల సమయానికి నీటిమట్టం 884.50 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 212.9198 టియంసిలుగా నమొదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసెక్యుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 31,203 క్యూసెక్యుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.



# టమోట రైతు కంట కన్నీరు

(మొదటి పేజీ తరువాయి)

ప్యాపిలి మండలంలోని గ్రామాలలో రైతులు టమోట పంటను అధికంగా సాగు చేశారు. పండించిన టమోటను విక్రయించడం కోసం ప్యాపిలి టమోట మార్కెట్‌కు తరలించారు. అయితే మార్కెట్‌లోని వ్యాపారులు బాక్స్ టమోటకు ఎనిమిది రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని రైతులు తెలిపారు. దీనితో గ్రామాల నుండి మార్కెట్‌కు టమోటను తరలించడానికి అయిన ఖర్చులు కూడ రాకపోవడంతో మార్కెట్‌లో టమోటను పారవేశారు. మార్కెట్‌లో పారవేసిన టమోట పశువులకు ఆహారంగా మారింది. అహర్నిషలు శ్రమించి సాగు చేసి పండించిన టమోటను పారవేయడం అన్నదాతలు కంట కన్నీరు వచ్చింది. టమోట మార్కెట్‌లో దళారులదే రాజ్యం.. వారు నిర్ణయించిందే ధర అని రైతులు వాపోతున్నారు. గతంలో ఆకాశాన్ని అంటి రైతులకు సిరులు కురిపించిన టమోట నేడు అన్నదాతల పాలిట యమపాశంగా మారింది.

**రైతులకు కష్టాలు:**

**లక్ష్మణరావు, రైతు, హెచ్‌ఆర్.పల్లి**

పంట సాగు చేసిన రైతులకు కష్టాలేనని హెచ్‌ఆర్.పల్లి గ్రామానికి చెందిన రైతు లక్ష్మణరావు తెలిపారు. అప్పులు చేసిన టమోటను సాగు చేశామని, పండించిన టమోటకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. మార్కెట్‌లో ధళారులు రైతుల రక్తాన్ని జలగల్లా పీల్చుసు_న్నారని పేర్కొన్నారు. రైతుల కష్ట_లను పట్టించుకునే నాధుడే లేడని వాపోయారు. టమోట రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## 23న మెగా జాబ్ మేళ

**కోవెలకుంట్ల,అగస్టు 18,ప్రభాతవార్త :** ఈనెల 23వ తేదిన అంధ్రప్రదేశ్ స్టిల్ డెవల్‌మెంటు అద్వరంలో స్థానిక బొమ్మదాలప్రభుత్వం డిగ్రీ కాలేజిలో మెగా జాబ్ మేళ కార్యక్రమము నిర్వహిస్తున్నారు. ఈ మేళ కార్యక్రమంలో 7కంపెనీలకు చెందిన ప్రతినిదిలు పాల్గొంటారని చెప్పారు. అసక్తి గత విద్యార్థినీ,విద్యార్థులు,నిరుద్యోగులు ఈ నెల 23న ఉదయం 9.30నిమిషాలకు ఇంటర్వ్యూకు హాజరు కావాలని కోరారు.వీటికి విద్యా అర్హత 10వ తరగతి, ఐటిఐ, డిప్లమో, ఇంటరు,డిగ్రీ, పిజిమరియు యంబిఏ చేసిన వారు అర్హులని చెప్పారు.ఇంటర్వ్యూకు హాజరు అయ్యేవారు విద్యార్హత పత్రాలతో పాటు అదారుకార్డు, రెండు ఫోటోలు హాజరు కావాలని చెప్పారు.వీటిని వయోపరిమితి 18నుండి 30సంవత్సరాల వరకు ఉంటుందని చెప్పారు.

## గుంటూరు తిరుపతి రైలును కోవెలకుంట్ల వద్దమ అపాలి

**కోవెలకుంట్ల,అగస్టు 18,ప్రభాతవార్త :** రైల్వే ప్రయాణికులు ఎంతో కాలం ఎదురుచూసిన గుంటూరు-తిరుపతి రైలు గురువారం అరంభము కావడముతో దానిని కోవెలకుంట్ల వద్ద అపాలని ప్రజాసంఘాలు దర్నా చేపటాయి. గురువారము ఉదయంయ గుంటూరు తిరుపతికి వెళ్లు రైలు ప్రారంభము కావడము జరిగింది.ఈరైలును బనగానపల్లెలో అపి కోవెలకుంట్లఓ ఎందుకు అపరని ప్రజాసంఘాలు అగ్రహము వ్యక్తం చేశాయి.అందులో బాగా సిపియం నాయకుకలు సుదాకరు, కుందు పోరాట సమిలినాయకులు వేణుగోపాల్‌రెడ్డి తెలుగు దేశం సీనియర్ నాయకులు గడ్డంరామకృష్ణారెడ్డి గడ్డంఅమరనాదరెడ్డి, జనసేన నాయకులు సురేస్ నేతృత్వంలో వందలాది మంది కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ వద్ద దర్నా చేపట్టారు.అనంతరము అక్కడే ఉన్న రైల్వే అదికారికి వినతి పత్రము అందించారు.

## పరికరాలు అందిస్తే హాజరు వేస్తాం

**కోవెలకుంట్ల,అగస్టు 18,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వమే పరికరాలు సరఫరా చేస్తే హాజరు వేయడానికి ఉపాద్యాయులు సిద్దమేని ఉపాద్యాయుల నాయకుడు గంగుల వెంకటశివప్రసాదరెడ్డి అన్నారు. గురువారము స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో యంపిడిఓ మహమ్మద్‌దౌలా, యంఈఓ మనోహారరెడ్డి వారు సమస్యలతో కూడిన వినతి పత్రము అందించారు. ప్రభుత్వం చెబుతున్న విదంగా తమ సొంత సెల్ నుండి కాకుండా ప్రభుత్వం హాజరుకు సంబందించిన పరికరాలు సరఫరా చేస్తే హాజరు వేయడానికి ఉపాద్యాయులందరు సిద్దంగా ఉన్నారని చెప్పారు.

## రైతులు ఈ పంట నమోదు చేయించుకోవాలి..

**- ఈ-కేవైసీకి ఈ నెల చివరి వరకు అవకాశం..**

**కోసిగి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్‌లో వేసిన పంటలకు సంబందించి రైతులు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి రాజు కోరారు.. గురువారం మండల పరిధిలోని జుమ్మలదిన్నె, వందగల్లు, నేలకోసిగి, గౌడాగల్లు గ్రామాల్లో జరుగుతున్న ఈ పంటల నమోదును పర్యవేక్షించారు.. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని 16 రైతు భరోసా కేంద్రాలలో ఈ నమోదు కార్యాక్రమం మొదలు పెట్టారని, ఈ పంటల నమోదు వల్ల వైఎస్ఆర్ ఉచిత బీమా, ఎంఎస్‌పి పంట అమ్మకాలకు రైతు భరోసా, వ్యవసాయ యాంత్రీకరణ, వైఎస్ఆర్ సున్నావడ్డీ, పంట రుణాలు మొదలైనవి ఈ పంట నమోదు ద్వారా లబ్ది చెందుతుందని తెలిపారు.. ఈ పంట నమోదు చేసుకునే రైతు సంబందిత ఆర్‌బికేలో పొలం పాస్‌బుక్కు, ఆధార్‌కార్డు, 1బి(ఆర్‌ఓఆర్), రెండు ఫోటోలు, రెండు పంట నమోదు దరఖాస్తు ఫారంల జిరాక్సు తీసుకుని రైతు యొక్క భూమి ఏ రెవెన్యూ గ్రామ పరిదిలో ఉంటే ఆ సంబందిత ఆర్‌బికేను సంప్రదించాలని సూచించారు.. కేంద్ర ప్రభుత్వం అందించే పీయం కిసాన్‌కి సంబందించి ఈ-కేవైసీ ప్రతి రైతు సీఎస్‌సీ అనంగా మీసేవాలో ఈ-కేవైసీని నమోదు చేయించుకోవాలన్నారు. ఒకవేళ ఇదీ చేయించనిచో పియం కిసాన్ 12వ విడత డబ్బులు రావన్నారు.. కావున ప్రతి రైతు ఆగస్టు 31వ తేది లోపు ఈ-కేవైసీ చేయించుకోవాలని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవావలని వ్యవసాయాధికారి రాజు కోరారు..

## నేలకోసిగిలో పాఠశాలకు రస్తా సిద్ధం..

**కోసిగి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** పాఠశాలకు వెళ్లేందుకు రస్తా లేకపోవడంతో విద్యార్థులు అవస్థలు పడుతుండేవారు.. దీనిని గమనించిన నేలకోసిగి గ్రామ సర్పంచ్ పశువుల హనుమంతమ్మ వెంటనే తన సొంత నిధులతో రోడ్డుకు మరమ్మత్తులు చేయించారు.. ఇందులో భాగంగా ట్రాక్టర్లల ద్వార గరుసు వేయించి రస్తాను బాగుచేయించారు.. ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ పశువుల హనుమంతమ్మ గ్రామ నాయకులు లక్ష్మన్నలు మాట్లాడుతూ ఎంఎల్ఎ బాలనాగిరెడ్డి, మండల ఇంజార్జీ మురళీమోహన్‌రెడ్డి సహకారంతో ఈ పనులు చేసినట్లు తెలిపారు.. పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు పడుతుండేవారని రోడ్డును బాగు చేయించడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు..

## రాష్ట్రవిత్తనోత్పత్తి క్షేత్రం భూములు పరిశీలన

**జూపాడుబంగ్లా, ఆగస్టు 18, ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలంలోని తంగడంచ రాష్ట్రవిత్తనోత్పత్తి క్షేత్రం భూములను ఆచార్య ఎన్‌రంగా వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఏడిఆర్ వెంకటేశ్వర్లు గురువారం పరిశీలించారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి కేటాయించబోవు 50 ఎకరాల భూములను, గోడౌన్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నంద్యాలలో ఆచార్య ఎన్‌జీ రంగా విశ్వవిద్యాలయానికి వున్న 116 భూముల్లో ప్రభుత్వం మెడికల్ కాలెజి కోసం 50 ఎకరాల భూమిని స్వాధీనం చేసుకుందని,ఆ భూములకు ప్రత్యామ్నాయాంగా స్టేటసీడ్ ఫారంలో 50 ఎకరాల భూములు కేటాయిస్తుందన్నారు. ఈ భూములు నాణ్యమైన విత్తనాల సాగుకు అనువైనవా లేదాని పరిశీలించామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుల్లయ్య, శాస్త్రవేత్తలు మంజునాథ్, సతీష్‌కుమార్, ఎఓ కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బోరు వాహనాలు రిజిస్టేషన్ చేయించుకోవాలి

**జూపాడుబంగ్లా, ఆగస్టు 18, ప్రభాతవార్త :** రైతుల పొలాల్లో వ్యవసాయ బోర్లు తవ్వే బోరు వాహనాలు తప్పనిసరిగా భూగర్భజల వనరుల శాఖలో రిజిస్టేషన్ చేయించుకోవాలని జిల్లా జీయాలజిస్టు జ్యోతి తెలిపారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని తహశీల్దార్ కార్యాలయంలో తంగడంచ, తరిగోపుల గ్రామాల్లో వివాదస్పదంగా మారిన భోర్లపై రెవెన్యూ, మండల పరిషత్, విద్యుత్, భూగర్బ జలవనరుల శాఖల అధికారులు గురువారం సంయుక్తంగా విచారణ చేశారు. ఆయా గ్రామాలకు చెందిన రైతులను విచారించి వారి నుండి స్టేట్‌మెంట్‌ను నయోదు చేశారు. ఈ సందర్బంగా జీయాలజిస్టు జ్యోతి మాట్లాడుతూ వాల్టా చట్టం ప్రకారం రైతులు బోరు తవ్వించుకోవాలంటే తప్పనిసరిగా భూగర్భజలవనరుల శాఖ అనుమతి పొందివుండాలన్నారు. కెసి కెనాల్ కింద వున్న నీటిపారుదల పొలాల్లో బోరుకు బోరుకు మధ్య 70 మీటర్ల దూరంలో బోరు తవ్వుకోవచ్చాన్నారు. అదే విధంగా ఎలాంటి నీటిపారుదల లేని పొలాల్లో బోరుకు బోరుకు మధ్య 150మీ నుండి200 మీటర్ల వరకు దూరంలో బోర్లు వేయించుకోవాలన్నారు. అనుమతి లేకుండా తవ్విన బోర్లను గుర్తించాల్సిన భాద్యత విఆర్ఓలదేనని అన్నారు. ఈ కర్యాక్రమంలో తహశీల్దార్ పుల్లయ్య, ఎంపిడిఓ మంజులా వాణి, ట్రాన్సుకో ఎఈ రామాచారి, భూగర్బ జలవనరుల శాఖ జిల్లా జీయాలజిస్టు జ్యోతి, ఆర్ఐలు నాగన్న, శ్రీరంగారెడ్డి, విఆర్ఓలు ప్రవీణ్, చంద్రశేఖరనాయుడు, రైతులు పాల్గొన్నారు.

## గోకుల కృష్ణా గోపాలకృష్ణ

**ఒర్వకల్లు, ఆగస్టు 18, ప్రభాతవార్త:** శ్రీకృష్ణాష్టమి జన్మదినవేడుకలు గురువారం మండలవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పాఠశాలల్లో ముకుందా, ముకుందా కృష్ణా ముకుందా అంటూ చిన్నారులు శ్రీకృష్ణుని వేషదారణలో కనువిందు చేశారు. కృష్ణుని చుట్టు గోపికలు అటపట్టిస్తు చేసిన సందడి అంతాఇంతకాదు, చిన్నారులతో ఉట్టికొట్టె కార్యక్రమం అహ్లాదకరంగా నిర్వహింపచే శారు. ఉపాధ్యాయులు శ్రీకృష్ణాష్టమి విశిష్టతను చిన్నారులకు వివరించారు. బాలభారతీ పాఠశా లలో చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో అలరిం పచేశారు. ఉట్టికొట్టె కార్యక్రమం నృత్యప్రదర్శలు చిన్నారులు అలరింపజేశారు.



## నేడు గోనెగండ్లలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**గోనెగండ్ల ఆగస్టు 18 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్ల తోపాటు మండల పరిధిలోని పలు గ్రామాల్లో శుక్రవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు.శ్రీకృష్ణ జన్మదినం సందర్బంగా ఉదయం స్వామివారికి తుంగభద్ర జలశయంతో అభిషేకం నిర్వహించారు.అనంతరం తులసీ అర్చన,నవగ్రహపూజ,క్షీరాభిషేకం,నూతన వధూవరులచే గోపూజా కార్యక్రమం నిర్వహిస్తారు.విద్యార్థులకు శ్రీకృష్ణ,గోపికాల వేషధారణతో, స్కూల్‌లో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించిన్నట్లు ప్రిన్సిపాల్ ముల్లా జైబ భక్తియ తెలిపారు.

## అయ్యా... మా 18నెలల జీతాలు ఇప్పించండి

**గోనెగండ్ల ఆగస్టు 18 ప్రభాతవార్త :** అయ్యా..... మాకు రావాల్సిన 18 నెలల జీతాలు ఇప్పించండి మా కుటుంబాలలో పూట గడవడం ఇబ్బందిగా మారింది అంటు గోనెగండ్లకు చెందిన స్వచ్ఛభారత్ కార్మికులు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌కు గురువారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ కార్మికులు మాట్లాడుతూ గోనెగండ్ల పంచాయతీ పరిధిలో గత ఆరేళ్లుగా పనిచేస్తున్నాం కరోనా సమయంలో కూడా మా వ్యక్తి గత జీవితాలను పణంగా పెట్టి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేశామన్నారు.ప్రస్తుత ఏడాదిలో 12 నెలల వేతానాలు మొత్తం 18 నెలల వేతనాలు ఇప్పటి వరకు అందలేదని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో స్వచ్ఛభారత్ కార్మికులు రామేశ్వరి, దానేశ్వరి, వరలక్ష్మి, పాల్గొన్నారు.

## టిడిపి హయాంలో అబివృద్ధి శూన్యం

**సు ంకేశ్వరి(మంత్రలయం),ఆగస్టు 18,ప్రభాతవార్త:** గత టిడిపి ప్రభుత్వం హయాంలో రాష్ట్ర అభివృద్ధి శూన్యమని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని సు ంకేశ్వరి గ్రామంలో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ గ్రామానికి ప్రధాన రహదారి,సిసి రోడ్లు,డ్రైనేజీ పనులు చేయించామన్నారు.అదేవిధంగా నాడు-నాడు కింద పాఠశాలలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు.ప్రతి ఇంటికి వెళ్ళి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందించి ప్రజలకు తెలియజేశారు.రైతుభరోసా కేంద్రం ద్వారా రైతులకు ఎరువులను పంపిణీ చేశారు.అనంతరం గ్రామ సర్పంచ్ ముక్కరన్న ఆధ్వర్యంలో ఎంఎల్ఏకు,ప్రదీప్‌రెడ్డికి గజమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భీంరెడ్డి,విశ్వనాథ్‌రెడ్డి,ఎస్ఐ వేణుగోపాల్‌రాజు,మాజీ ఎంపిటిసి రఘునాద ్రెడ్డి, ఆర్‌బ్ల్యుఎస్ ఏఈ వేదస్వరూప,ఎంపిడిఓ ప్రభావతి,ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నాగలక్ష్మి,ఏపిఎం జయశ్రీ,ఏపిఓ తిమ్మారెడ్డి,ఏడిఏ మహమ్మద్‌ఖాద్రి,పిఆర్‌జెఈ నరసింహులు,ట్రాన్ స్కో ఏఈ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## చదవుకు అంతరాయం కలుగ కుండా సైకిల్లు పంపినీ

**కోవెలకుంట్ల,ఆగస్టు 18,ప్రభాతవార్త :** చదువకోవాలి అసక్తి ఉన్న పాఠశాలలకు రావడానికి ఇబ్బందులు పడటము బడి మద్యలో మానివేస్తున్న వారి చదువుకు అ ంతరాయం కలుగ కుండా సైకిళ్ల పంపినీ చేశామని చైల్డుఫండ్ కోఆర్డిటనే ఖాదరుభాష చెప్పారు. గురువారము స్థానిక చైల్డుఫండ్ సంస్థ దత్తతగ్రామాలైన విద్యార్థ్ినీ,విద్యార్థులకు 20సైకిళ్లలను ఉచితంగా పంపినీ చేసింది.ఈ సందర్బముగా సంస్త కోఆర్డినేటరు ఖాదరుభాషమాట్లాడుతూ మా సంస్థ దత్తత గ్రామాలైన బిజినవేములు, వెలగటూరు, అమడాల,పెద్దకొపెర్ల, ముదిగేడు, కమలపురి,సంజామల గ్రామాల్లో పేద విద్యార్థినీ, విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందించడము జరిగిందని చెప్పారు.పేద విద్యార్థులు వసతుల లేమితో చదువు మద్య మానివేయకూడదనే దృడసంకల్పముతో వీటిని రేవనూరు ప్రదానోపాద్యాయులు రామచంద్రారెడ్డిలో పంపిణీ చేయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో చైల్డుఫండ్ సిబ్బంది మహేష్, వుశేని, శివయ్య చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పంటల నమోదు పై అవగాహన

**బనగానపల్లెరూరల్,ఆగస్టు18,ప్రభాతవార్త:** మండలంలోని పలుకూరు,రామకృష్ణాపురం,ఇల్లురుకొత్తపేట గ్రామాల నందు వ్యవసాయాధికారి సుబ్బారెడ్డి పంటల నమోదు కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల నందు వరిపంటలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.వరిపంటలో విత్తనశుద్ధి పై అవగాహన కల్పించి మరియు ఎరువులు యాజమాన్యం గురించి తెలియజేయడం జరిగిందన్నారు.అదే విధంగా రామకృష్ణాపురం గ్రామ ఆర్‌బీకేను సందర్శించారు.అలాగే ఇల్లూరుకొత్తపేట గ్రామం నందు రైతులకు వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న పలు పథకాల పై అవగాహన మరియు పంటల నమోదు కార్యక్రమం గురించి రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు,ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ గీతామందిరంలో కృష్ణాష్టమి వేడుకలు

**బనగానపల్లెరూరల్,ఆగస్టు18,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివారులోని రవ్వలకొండ సమీపంలో గల శ్రీ హట్టిమునిస్వామి ఆశ్రమం నందు గల శ్రీకృష్ణ గీతా మందిరంలో కృష్ణాష్టమి వేడుకలు గురువారం వేడుకగా మొదలయ్యాయి.ఉదయం 7గంటలకు గోపూజా,8గంటల నుండి హరినామ సంకీర్తన అనంతరం శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి దొంతా వెంకటేశ్వర్లు ఆధ్వర యంలో నిర్వహించారు.మధ్యాహ్నం నారాయణ సేవ,అన్నప్రసాద వితరణ చేశారు.అనంతరం భగవద్గీత పారాయణ,ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.19వ తేది కృష్ణాష్టమిని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం 8గంటల నుండి హరినామ సంకీర్తన అనంతరం శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణం,విష్ణుమూర్తికి పుష్పాభిషేకం తదితర కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆశ్రమ కమిటీ బృందం తెలిపారు.ఆధ్యాత్మిక ప్రవచకులు,రిటైర్డ్ లెక్చరర్ రామశేషయ్య,రిటైర్డ్ ఉపాధ్యాయులు సుధాకర్‌రెడ్డి,సుబ్బలక్ష్మమ్మ,ఉపాధ్యాయుడు జి.ఓబుళరెడ్డి తదితర ప్రముఖుల ప్రసంగాలు ఉంటాయని మధ్యాహ్నం 1గంటకు నారాయణసేవ,2.30గంటలకు ఉట్టికొట్టే ఉత్సవం మొదలవుతుందని అనంతరం 4గంటలకు స్వామివారి ఉత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.హిందూ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని నిర్వాహక కమిటీ వారు కోరారు.

## పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

**బనగానపల్లెరూరల్,ఆగస్టు18,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకు అందరు కలిసిరావాలని జేకేఆర్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు జెఎస్ఎస్ బ్రహ్మనందాచారి పిలుపునిచ్చారు.గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన శ్రీ జయజయ సాయి ట్రస్ట్ సహకారంతో మండలంలోని పలుకూరు మేజర్ పంచాయతీ పరిధిలో గోవిందిన్నె ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పలకలు,నోటుపుస్తకాలు,పెన్నులు తదితర స్టేషనరీని పంపిణీ మరియు పర్యావరణ పరిరక్షణ పై సదస్సు నిర్వహించారు.ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో బ్రహ్మనందాచారి మాట్లాడుతూ ప్రకృతిని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందని తెలిపారు.మనం ప్రకృతి వనరులను పాడుచేస్తే వేల కోట్ల రూపాయలు ఖర్చుచేసినా భవిష్యత్ తరాల వారికి ప్రకృతిని అందించలేమని తెలిపారు.దీనికై అందరు జాగృతి కావాలని కోరారు.పర్యావరణ పరిరక్షణకు అందరు కృషి చేయాలని కోరారు.పాఠశాల హెచ్ఎం యాస్మిన్ విద్యార్థులకు స్టేషనరీ వస్తువులు వితరణచేసిన దాత పూసపాటి బాలాజీ,ఇందుకు సహకరించిన బ్రహ్మనందాచారిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నాగరాజు,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పథకాలను గంగపుత్రులు సద్వినియోగం చేసుకోవాలి

**- జిల్లా సహాయ మత స్య సంచాలకులు శ్యామలమ్మ**

**కర్నూలుక్రైం,ఆగస్టు18,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అందించే సబ్సిడీ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని మత్స్యశాఖ ఇన్‌చార్జ్ జాయింట్ డైరెక్టర్ శ్యామలమ్మ పేర్కొన్నారు.గురువారం నగరంలోని జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో గంగపుత్రులకు సర్వసభ్య సమావేశం నిర్వహించారు.సమావేశానికి మత్స్య అభివృద్ధి అధికారులు,ఎంపివోలు శ్రీనివాసులు,బాలరాజు,సుబ్బనరసయ్య,కర్నూలు,నంద్యాల జిల్లాల నుండి మత్స్య కార సహకార సొసైటీల సంఘం సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా సహాయ సంచాలకులు శ్యామలమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.పుస్తక నిర్వహణ,పథకాల పట్ల సంఘం సభ్యులకు సూచనలు,సలహాలు తీసుకున్నట్లు తెలిపారు.ప్రతి ఆరునెలలకు ఒకసారి సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.అలాగే ప్రభుత్వ పథకాలకు ఆన్‌లైన్‌లో ఎలా నమోదు చేసుకోవాలి అందుకు జతపరచాల్సిన పత్రాల పై అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ప్రస్తుతం ప్రధాన మంత్రి యోజన కింద కొన్ని స్కీములు అమలు చేస్తామన్నారు.జలాశయాల్లో చేపల పిల్లల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించడం జరిగిందన్నారు.జిల్లా సొసైటీ అధ్యక్షులుగా నంద్యాలకు చెందిన వ్యక్తి కొనసాగుతున్నట్లు తెలిపారు.భవిష్యత్‌లో పెండింగ్‌లో స్కిల్‌టెస్ట్‌లు జరిపేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా సహాయ మత్స్య సంచాలకులు తెలిపారు.

**పథకాల అమలులో అధికారుల నిర్లక్ష్యం తగదు,ప్రశ్నిస్తే పనులు చేయరు:** బేస్త శ్రీనివాసులు,ఉలిందకొండ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు,జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులుమత్స్యశాఖలో పథకాల అమలులో అధికారుల నిర్లక్ష్యం తగదని సమస్యలు పరిష్కరించాలని ప్రశ్నిస్తే పనులు చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఉలిందకొండ మత్స్య సహకార సంఘం అధ్యక్షులు,జాతీయ మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షులు బేస్త శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు.కర్నూలు జిల్లాలో తులశాపురం,గోవర్ధనగిరి,ఉలిందకొండ,గొందిమడుగుల తదితర సొసైటీలలో నూతన సభ్యులను ఏర్పాటుచేయాలని కోరుతూ గత మూడు సంవత్సరాలుగా అధికారుల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్నా పరిష్కరించడంలేదన్నారు.అలాగే స్కిల్ టెస్టులు నిర్వహించాలని కోరినా పట్టించుకోవడంలేదని పేర్కొన్నారు.ప్రభుత్వాలు మారినా గంగపుత్రుల దుస్థితి మారడంలేదన్నారు.మూడేళ్లుగా ఎలాంటి పనిముట్లు పంపిణీకి నోచుకోలేదని చెప్పారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి సంవత్సరం జూన్ నుండి ఆగస్టు వరకు వేట నిషేధం ఉంటుందని కోస్తా ప్రాంతంలో మత్స్యకారులకు భరోసా కల్పిస్తూ రూ.10వేలు ఇస్తుందని కాని రాయలసీమ ప్రాంతంలో ఇవ్వడంలేదన్నారు.గతంలో చేప పిల్లలకు 50 శాతం రాయతీ ప్రభుత్వం కల్పించేదని ఇప్పుడు ఈ సబ్సిడీ కూడా ఇవ్వడంలేదన్నారు.కావునా త్వరలో గంగపుత్రుల సమస్యల పై జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసేందుకు సిద్దమవుతున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా మత్స్య సహకార సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్‌లో పనిచేసేవారికి వేతనాలు చెల్లించాలి

**కొత్తపల్లె,ఆగస్టు18,ప్రభాతవార్త:** స్వచ్ఛభారత్‌లో పనిచేసే వారికి వెంటనే వేతనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏసురత్నం అన్నారు.గురువారం స్థానిక ఎంపిడివో కార్యాలయం ముందు స్వచ్ఛభారత్ కార్మికులు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వచ్ఛభారత్ కార్మికులకు వెంటనే నెలకు రూ.10వేలు జీతం అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే పది నెలల నుంచి జీతాలు అందక అనారోగ్యంపాలవుతున్నారని వీరికి వెంటనే జీతాలు చెల్లించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు స్వాములు,స్వచ్ఛభారత్ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాజన్మాష్టమి

**కొత్తపల్లె,ఆగస్టు18,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొత్తపల్లెలో యాదవ సంఘం తరుపున ఘనంగా శ్రీకృష్ణాజన్మాష్ఠమి వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు.ముందుగా కృష్ణుని ఆలయంలో కృష్ణునికి,రుక్మిణిదేవికి విశేష పూజలు నిర్వహించి అనంతరం కృష్ణుడి ప్రతిమను ట్రాక్టర్‌లో ప్రతిష్ఠించి భజాబజంత్రీలతో గ్రామ పురవీధుల మీదుగా ఊరేగింపు చేశారు.అయితే కృష్ణునికి గ్రామ ప్రజలు కాయకర్పూరం సమర్పించారు.

## మహానందీశ్వరుని సన్నిధిలో పీఠాధిపతి పూజలు

**మహానంది, ఆగష్టు 18, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానందీశ్వరుని దర్శనార్థం తమిళనాడులోని కుంభకోణం సూర్యనారాయణ అదీనం పీఠాధిపతి వామదేవ శ్రీకార్యం శివనాగరదేశికాస్వామి వచ్చారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలంకార మండలంలో పూలమాల వేసి ఆయన సన్మానించారు. కార్యక్రమంలో వేదపండితులు నాగేశ్వరశర్మ, అలయ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు తదితరులున్నారు.

## తిరుపతి రైలుకు మోక్షం

**-జెండా ఊపి ప్రారంభించిన అధికారులు**

**నంద్యాల, ఆగష్టు 18, ప్రభాతవార్త:** గత కొని న సంవత సరాలుగా ఎదురుచుస్తున్న తిరుపతి రైలు ఎట్టికేలకు గురువారం నంద్యాల్లో జెండా ఊపి అధికారులు రైలుకు స్వాగతం పలికారు. నంద్యాల యర్రగుంట్ల మార్గంలో తిరుపతి రైలునడవడంతో తిరుపతి దర్శనానికి ప్రయాణం సులభతరం కానుందని తెలిపారు. గుంటూరు, ప్రకాశం, తిరుపతి, నంద్యాల, వైయస్ఆర్, విజయవాడ, జిల్లాల ప్రజలకు ఈరైలు ఎంతో అనుకూలంగా ఉంటుందన్నారు రాష్ట్ర రాజధాని నుంచి అమరావతికి ప్రతిరోజు ఎక్స్‌ప్రెస్ రైళ్ళతో పాటు ఈరైలు కూడ ప్రయాణం సాగిస్తుంది. గుంటూరు నుంచి బయలుదేరిన రైలు నం.17261 నర్సారావుపేట, వినుగొండ, మార్కాపురం, గిద్దలూరు మీదుగా రాత్రి 9 గంటలకు నంద్యాలకు చేరుకుంది. తెల్లవారుజామున 4.30 గంటలకు తిరుపతికి చేరుకుంటున్న రైలు కోసం ప్రయణికులు ఎంతో అతృతగా ఎదురుచుస్తున్నారు.

## శర్మాస్ యుపి పాఠశాలలో క్రిష్ణాష్టమి వేడుకలు

**వెల్దుర్తి,ఆగస్టు28,ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణంలోని శర్మాస్ యుపి పాఠశాలలో గురువారం క్రిష్ణాష్టమి వేడుకలు ఆ పాఠశాల కరస్పాండెంట్ రంగమ్మ మేడం ఆధ్వర్యంలో నిర్వహించారు. క్రిష్ణాష్టమి పండుగను పురస్కరించుకొని ఆ పాఠశాలలో ముందుగానే విద్యార్థినీ,విద్యార్థులతో క్రిష్ణుడు,గోపికల వేషాలు వేయించారు.ఆ విద్యార్థులు వేసిన నృత్యాలు అందరిని అలరించాయి.అనంతరం చిన్నారి క్రిష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారిచే ఉట్టి పగల గొట్టించారు.విద్యార్థుల తల్లితండ్రులు సైతం ఈ కార్యక్రమాలను చూసి సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రంగమ్మ మేడం మాట్లాడుతూ శ్రీకృష్ణుని జన్మాష్టమినే గోకులాష్టమి అని అంటారన్నారు.ఇది వార్షిక హిందూ పండుగ,ఇది విష్ణువు యొక్క ఎనిమిదవ అవతారమైన శ్రీకృష్ణుని జన్మదినాన్ని సూచిస్తుందన్నారు.ఈ పండుగ రోజున భక్తులు ఉపవాసం ఉంటారని,మరుసటి రోజున రోహిణి నక్షత్రం,అష్టమి తిథి పూర్తయినప్పుడు దానిని విచ్ఛిన్నం చేస్తారన్నారు.కృష్ణుని బాల్యం గురించి ఆమె వివరించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం దుర్గ,శిల్ప ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

## పంటనమోదు ప్రక్రియను పకడ్బందీగా చేయండి

**వెల్దుర్తి,ఆగస్టు18,ప్రభాతవార్త :** పంటనమోదు ప్రక్రియను పకడ్బందీగా చేయాలని మండల తహశీల్దార్ రాజేశ్వరి అన్నారు.మండలంలోని నార్లాపురం,వెల్దుర్తి గ్రామాల్లో పంట నమోదు ప్రక్రియను ఆమె ఏఓ అక్బర్‌బాషతో కలిసి పరిశీలించారు.వెల్దుర్తి ఆర్‌బికెలో ఆర్‌బికె సిబ్బంది,విఆర్వోలకు పంటనమోదు కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ మండలంలో పంటసాగు చేసిన ఏ ఒక్కరైతుని వదలకుండా పంటనమోదు చేయాలని సూచించారు.రైతుభరోసా సిబ్బంది,గ్రామవిఆర్వో,సర్వేయర్ సమన్వయంతో పంటనమోదు చేయాలని తెలిపారు.మండలంలోని అన్ని గ్రామాల రైతులు మీ గ్రామంలోని ఆర్‌బికెను సంప్రదించి పంటనమోదు చేసుకోవాలన్నారు. ఈనాం,దేవాదాయ,వక్ఫ్,డిపట్టా,రిజిష్టర్ పేపర్ల ద్వారా సాగుచేస్తున్న భూముల్లోనూ పంటనమోదు చేయాలన్నారు.కౌలుపై సాగుచేస్తున్న కౌలురైతుల పంటపొలాలను తప్పనిసరిగా నమోదు చేయాలని ఆదేశించారు.పంటనమోదు చేసుకున్న రైతులకు వ్యవసాయరాయితీ పథకాలు,ఉచితపంటలభీమా, సున్నావడ్డీపంటరుణాలు,కనీసమద్దతు ధరపై పంటదిగుబడుల అమ్మకాలు,వైఎస్సార్ రైతుభరోసా, పంటనష్టపరిహారం వంటి పథకాలు అందుతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల విఆర్వోలు,విఏఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**ఆదోనిలీగల్, ఆగస్టు18, ప్రభాతవార్త ;** ఆదోని పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఏజీఎం రమేష్‌కుమార్ అధ్యక్షతన ప్రాంతీయ అధికారి కొండలరావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో బాలికలు రాధ, గోపికల వేషధారణలోనూ, బాలుర శ్రీకృష్ణ వేషధారణలో అలరించారు. నృత్య ప్రదర్శన చేపట్టారు. ఈ నృత్య ప్రదర్శనను తిలకించడానికి వచ్చిన తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మహ్మద్‌జాఫర్, ఏఓ రాజేంద్రబాబు, ఈ చాంప్స్ ఐసీ కృష్ణవేణి, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**ఆదోనిటౌన్, ఆగస్టు18, ప్రభాతవార్త ;** పట్టణంలోని కిడ్డీస్ పాఠశాలలో క్రిష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకని గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆ పాఠశాల డైరెక్టర్‌లు కేశవ, నారాయణరెడ్డి, చిన్నపురెడ్డి ఆధ్వర్యంలో చిన్నారులు రాధాక్రిష్ణ వేషధారణలో ఆకట్టుకున్నారు. అలాగే మహాభారతంలోని శ్రీకృష్ణ లీలల్లో భాగంగా వేషాలు వేసి గోపికలు ఉట్టి కొట్టడం, నరకాసురిడిని చంపే విధానం తదితర లీలను చిన్నారులు ప్రదర్శించారు. కులమత బేధాలు లేకుండా చిన్నారులకు వారి తల్లిదండ్రులు రాధాక్రిష్ణ వేషధారణలు వేయించి ఆకట్టుకునేలా ప్రదర్శించారు.

## అదనపు గదుల నిర్మాణానికి భూమిపూజ

**ఒర్వకల్లు, ఆగష్టు 18, ప్రభాతవార్త:** స్థానిక ఒర్వకల్లు గ్రామంలో ఎలిమెంటరీ పాఠశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం రూ.22 లక్షలతో చేపడుతున్న గదుల నిర్మాణానికి సర్పంచ్ తోట అనుషా, జడ్పీటిసి రంగనాథ్‌గౌడ్ భూమిపూజ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఓ సునంద, పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## జాతీయ నాయకులను అవమానించిన కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

**కరూ నలు మున్సిపాలిటి, ఆగష్టు 18, ప్రభాతవార్త:** ఇటీవల జరిగిన స్వాతంత్ర య దినోత్సవ వేడుకల సందర్భంగా కర్నూలు నగర కమిషనర్ జాతీయ నాయకులను, కర్నూలు నగరానికి చెందిన జాతీయ నాయకులను అవమానపరిచే విధంగా వారి స్థానంలో సావర్కర్, గోల్వాల్కర్‌ల పోటోలతో ప్లేక్సీలు వేయడం కర్నూలు జిల్లాకే అవమానకరమని కమిషనర్ భార్గవ్‌తేజ్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలని రౌండ్‌టేబుల్ సమావేశంలో ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. గురువారం కొత్తబస్టాండ్ వద్ద ఉన్న కార్మిక కర్షక భవన్లో పట్టణ పౌర సంక్షేమ సంఘం కెవిపిఎస్, అవాజ్ జిల్లా కమిటీ అధ్వర్యంలో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించారు. అవాజ్ జిల్లా కన్వీనర్ ఎస్ ఏ సుభాన్ అధ్యక్షతన జరిగిన ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల రౌండ్‌టేబుల్ సమావేశంలో పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కన్వీనర్ ఇరిగినేని పుల్లారెడ్డి, బిసి, జనసభ కన్వీనర్ శేషఫణి, ప్రముఖ సామాజిక వేత్త కొమ్ముపాలెం శ్రీనివాసులు తదితరులు మాట్లాడుతూ జాతిపిత మహాత్మగాంధీ, రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్, మొదటి ప్రధాని నెహ్రూ పోటోలను ఎత్తేసి జాతీయ ఉద్యమానికి ద్రోహం చేసి బ్రిటీష్ ఏజెంట్‌గా పనిచేసిన సావర్కర్, స్వాతంత్ర్య పోరాటంలో పనిచేసి శక్తిని వేస్తుచేసుకోవడం కంటే ముస్లీం, క్రైస్తవులకు వ్యతిరేకంగా పోరాడండి అని పిలుపునిచ్చిన గోల్వాల్కర్ పోటోలను నగరపాలక సంస్థ ఆ ప్లేకీ సలలో వేయడం అక్షేపనీయం అన్నారు. సిపిఐ, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద యమంలో పనిచేసిన జాతీయ నాయకులు సర్దార్ నాగప్ప, దామోదరం సంజీవయ్య కుటుంబ సభ్యులను సన్మానించారు. కానీ వారిఫోటోలు, ఫ్లేక్సీలు ఎక్కడ పెట్టారన్నారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార యదర్శి ఎండి ఆనంద్ మాట్లాడుతూ 19,20 తేదిల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్‌స్టేషన్లలో కమిషనర్‌పై కేసులునమోదుచేసే కార్యక్రమాన్ని చేపట్టి 22న కలెక్టరేట్ ముందు అందోళన నిర్వహించేలా భవిష్యత్తు కార్యచరణ చేపట్టాలని నాయకులంతా ఏకగ్రీవంగా అమోదించారు.

## ఈనెల 21న అంగ్లేయుల ఏలుబడి అంతులేని దోపిడి

**నంద్యాల విద్య, ఆగష్టు 18, ప్రభాతవార్త:** జాతీయ సాహిత్యపరిషత్ అధ్వర్యంలో అంగ్లేయుల ఏలుబడి అంతులేని దోపడి పుస్తకావిష్కరణను ఈనెల 21న రామకృష్ణ పిజి కళాశాల నందు ఏర్పాటు చేయడమైందని డా.ఉదయ్‌శంకర్ తెలిపారు. సభకు విద్యాసంస్థల అధినేత డా.రామకృష్ణారెడ్డి, గ్రంధరచయిత సారంగపాణి, ప్రముఖ సాహితీవేత్త ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యకారని సదస్సు నిర్వాహకులు వడ్డి విజయసారథి, జనార్థన్‌లు పాల్గొంటారు. ఇది అద్భుతమైన పుస్తకమని, ఇటు అర్థికశాస్త్రాన్ని తనలో ఇమరు చుకున్నందని తెలిపారు. మేధావులమని అనుకునేవారికి సైతం కనువిప్పుకలింగించే గ్రంధం. సమైక్యరీతిలో పరిచయం చేసే ఈగ్రంధంలోని ప్రతివాక్యం విలువైందని తెలిపారు. ఈపుస్తకావిస్కరణ కార్యక్రమానికి ప్రతిఒక్కరు హాజరై తమవిలువైన సమాచారాన్ని అందించాలని కోరారు.

## అనుభవం ఉన్నవారినే డ్రైవర్‌గా పెట్టుకోవాలి

**ఆదోనిటౌన్, ఆగస్టు18, ప్రభాతవార్త ;** ప్రతి పాఠశాలలో పాఠశాల యాజమాన్యం ఐదు సంవత్సరాల అనుభవం ఉన్నవారినే డ్రైవర్‌గా పెట్టుకోవాలని ఆర్డీఓ శివారెడ్డి సూచించారు. ఈ మేరకు గురువారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో 17 మండలాలకు సంబంధించిన పాఠశాలల, కళాశాలల యాజమాన్యాలకు రోడ్డు సేఫ్టీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాల, కళాశాలలకు చెందిన బస్సులు కండీషన్‌తో ఉండాలన్నారు. ప్రతి సంవత్సరం ఫిట్‌నెస్ చేయించాలన్నారు. తగిన రికార్డులు ఉంచుకోవాలని, డ్రైవర్‌కు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండి, ఐదేళ్ల అనుభవం ఉండాలన్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే తగిన చర్యలు తప్పవన్నారు. ప్రమాదాలను నివారించేందుకు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శిశిరాదీప్తి, అసిస్టెర్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## గిరిజన చెంచుగూడెంను సందర్శించిన తహశీల్దార్

**మహానంది, ఆగష్టు 18, ప్రభాతవార్త:** మహానంది మండలం తెలుగుగంగ కాల్వ సమీపంలో నివసిస్తున్న గిరిజన చెంచుగూడెంను తహశీల్దార్ జనార్థన్‌శెట్టి గురువారం సందర్శంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గూడెంలో ఏదైనా సమస యలుంటే తనదృష్టికి తేస్తే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. గూడెంలోని గిరిజనవాసులు పలు సమస్యలను తహశీల్దార్ దృష్టికి తెచ్చారు. మాకు కావాల్సిన కనీస మౌలిక వసతులు కల్పించాలని తహశీల్దార్‌కు వినతిపత్రాన్ని అందించారు. అందుకు స్పందించిన ఆయన త్వరలోనే సంబంధిత అధికారులతో మాట్లాడి మౌలికవసతుల కల్పన అభివృద్ధి కొరకు తనవంతు సహకారం అందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో మహానంది విఆర్ఓ శివప్రసాద్, గిరిజన కాలనీ ప్రజలు పాల్గొ నా న్నరు.

## 'బాధిత కుటుంబాలకు అండగా వైఎస్సార్ భీమా'

**కొలిమిగుండ్ల, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ప్రమాదవశాత్తు కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వైఎస్సార్ భీమా అండగా నిలుస్తోందని వైసీపీ మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి పేర్కొన్నారు. గురువారం కొలిమిగుండ్ల మండలం చింతలాయపల్లె గ్రామంలో ఇటీవల మృతి చెందిన గోవిందు గారి పెద్దయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వం వైఎస్సార్ భీమా కింద మంజూరు చేసిన రూ.90వేలు చెక్కును అంబటి గుర్విరెడ్డి అందజేశారు.

## మద్యపాన నిషేదాన్ని పూర్తిగా అమలుచేయాలి

**నంద్యాల రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** పేదల పట్ల నిజంగా చిత్తశుద్ధి వుంటే మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా మద్యపాన నిషేదాన్ని పూర్తిగా అమలుచేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తులసిరెడ్డి, డిసిసి ప్రెసిడెంట్ పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు జాగంటి లక్ష్మీనరసింహాయాదవ్‌లు అన్నారు. గురువారం రైతునగరంలో ఉన్న రాజీవ్‌గాంధీభవన్‌లో వారు విలేఖరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చెప్పుకునే నవరత్నాలు పూర్తిగా అమలుచేయడం లేదన్నారు. సంక్షేమపథకాల గురించి సొంతడబ్బాకొడుతున్నారని అన్నారు. అమ్మఒడి, అసరా, చేయూత తదితర పథకాలు ఆర్థికసాయం పథకాలు అన్నికూడ నాన్నబుడ్డికే సరిపోవడం లేదని పేద ప్రజలపై నిజంగా చిత్తశుద్ధి వుంటే మద్యపాన నిషేదం అమలుచేయాలన్నారు. ముఖ్యమంత్రి స్వాతంత్రదినోత్సవ ప్రసంగం అంతా అపద్దాలమయమని వజ్రోత్సవాలు అనే అచ్చతెలుగు పదాన్ని కూడ ఉచ్చరించలేని వ్యక్తి మనకు ముఖ్యమంత్రి కావడం మన దౌర్భాగ్యమన్నారు. వికేంద్రికరణ గురించి ముఖ్యమంత్రి ప్రసంగించడం విడ్డూరమని 73,74 రాజ్యాంగ సవరణ చట్టాల మేరకు గ్రామ పంచాయితీ తదితర స్థానిక సంస్థల నిధులు, విధులు అధికారుల బదిలీలు చేయాలని డిమాండ్ చేశారు. బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీ, కాపు తదితర కార్పొరేషన్లకు నిధులు లేకుండా నిర్వీర్యం చేసి అయావర్గాలకు ఎంతో మేలుచేశామని ముఖ్యమంత్రి చెప్పడం హాస్యస్పదమన్నారు. కార్యక్రమంలో పటాన్ హాబిబ్‌ఖాన్, ఫరూక్, ప్రధాన కార్యదర్శి చింతలమోహన్‌రావు, రాష్ట్ర అధికారప్రతినిధి వాసు, బాలకృష్ణ, నరసింహారెడ్డి, సుబ్రమణ్యశర్మ, జానకిరాం, అమీర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు18, ప్రభాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా)గురువారంనాడు ఎం.హరిభాగవతార్, కరూ ్నలు వారిచే భక్తమార్కండేయ హరికథ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో తబలా సహకారాన్ని బి.వెంకటేష్ అందించగా, హార్మోనియం సహకారాన్ని రామలింగం అందించారు. శ్రీసా ్వమిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## రాష్ట్ర వడ్డెర ఛైర్మెన్ దేవెళ్ల రేవతిపై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలి

**డోన్, ఆగస్టు18, ప్రభాతవార్త :** రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ ఛైర్మెన్ దేవెళ్ల రేవతిపై దాడి చేసిన వ్యక్తులను అరెస్టు చేయాలని వడ్డెర హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి, డోన్ నియోజకవర్గ వడ్డెసంఘం అధ్యక్షులు వి.నాగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ గురజాల నియోజకవర్గం దాచేపల్లి మండలం నడికుడి గ్రామంలో మహిళ నాయకురాలు అని చూడకుండా అగ్రవర్ణాలైన మందపాటి రమేష్‌రెడ్డి, మూలకంటి ప్రకాష్‌రెడ్డి, బుర్రి విజయ్‌కుమార్‌రెడ్డి, కొట్టంఅంజిరెడ్డి, కొప్పుల గురువారెడ్డి దాడి చేసి అవమానపరిచారని వారిని వెంటనే అరెస్టు చేయాలన్నారు. సొంతపార్టీ లోనే ఉన్నవారికి రక్షణ కరువైతే మిగతా వారి పరిస్థితి ఏంటని ప్రజలు వైఎస్సార్ ప్రభుత్వంను నిలదీస్తున్నారన్నారు. పార్టీలో ఉన్నవారు సమస్యను పరిష్కరించుకోవాలి గాని ఇలా ఓ మహిళ నాయకురాలిపై దాడులు చేయటం సిగ్గుచేటన్నారు. పోలీసులు చూస్తుండగానే అక్కడ అగ్రవర్ణాల వారు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం ఇటువంటి వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పార్టీలో జరుగుతున్న అక్రమాలను, రౌడీయిజం చేసే వారిని అణిచివేయాలన్నారు. రేవతిపై దాడి చేసి వ్యక్తులను అరెస్టుచేయాలని లేనిఫక్షంలో రాష్ట్రవ్యాప్తంగా వడ్డెరలు ఏంటో చూపిస్తామని ఆయన హెచ్చరించారు.

## ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోండి

**కర్నూలు విద్య, ఆగష్టు 18, ప్రభాతవార్త:** ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకొని వాటిపై క్రిమినల్ కేసులు నమోదుచేయాలని చిత్ర విచిత్ర ప్రకటనలతో పేద ప్రజలను మభ్యపెట్టిన ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏపీ స్టూడెంట్ జేఏసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్తార్ బాష డిమాండ్ చేశారు. ఈమేరకు డిఇఒకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా టాలెంట్ టెస్టులను నిర్వహించి అడ్మిషన్లు చేస్తున్నారని ఆవేదన తెలియజేశారు. ఏ పాఠశాలలో కూడ ఫీజుల పట్టికను నోటీసుబోర్డులో పెట్టలేదని తెలిపారు. నగరంలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా చేశాయని స్కూల్ పుస్తకాలు, పెన్నులు, బ్యాగులు, సాక్సులు అన్నికూడ అక్కడే కొనుక్కునేటట్టు హుకుం జారీచేశాయని అవేదన వ్యక్తం చేశారు. చాల పాఠశాలల్లో అర్హులైన ఉపాధ్యాయులు లేరని కనీస మౌలిక వసతులు లేవన్నారు. ఇటువంటి పాఠశాలలను పరిశీలించి వాటి యాజమాన్యంపై కేసులు నమోదుచేయాలని డిమాండ్ చేశారు. విద్యాహక్కు చట్టాన్ని పకడ్బందిగా అమలుచేయాలని డిమాండ్ చేశారు.

## కడపలో సచివాలయ సిబ్బందిపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**నందికొట్కూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త:** కడప పట్టణంలో అక్రమ కట్టడ నిర్మాణాలను తొలగించేందుకు వెళ్ళిన మున్సిపల్ కార్పొరేషన్‌లోని సచివాలయ వార్డు ప్లానింగ్ మరియు రెగ్యులేషన్ సెక్రటీలపైన దాడి చేసిన స్తానికులపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని నందికొట్కూరు మున్సిపాల్టి సిబ్బంది డిమాండ్ చేశారు. గురువారం స్తానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సంఘటనను ఖండిస్తూ ఇలాంటివి తిరిగి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కమీషనర్ శ్రీమతి బేబి, టి.పి.ఓ. ఏ.బాలమద్దయ్య, వార్డు ప్లానింగ్ మరియు రెగ్యులేషన్ సెక్రెటీలు పాల్గొన్నారు.

## 'రైతులు పంట నమోదు చేసుకోవాలి- ఏఓ'

**కొలిమిగుండ్ల, ఆగష్టు 18, ప్రభాతవార్త :** రైతులు తమ పొలాల్లో సాగు చేసిన పంటల వివరాలను పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శారదాదేవి పెర్కొన్నారు. గురువారం మండలంలోని తిమ్మనాయినిపేట గ్రామంలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో రైతులు విరివిగా సాగుచేసిన పసుపు పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ నాగరాజు, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ ఖజానా పంచాయతీలకు విడుదల చేయాలి

**ఆదోని రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** పంచాయతీల పరిధిలో ఉన్న పొలాలు, స్థలాలు రిజిస్ట్రేషన్ చేసుకున్న ఖజానా గత రెండేళ్లుగా పంచాయతీ ఖాతాలోకి జమకాలేదని విరుపాపురం పంచాయతీ సర్పంచ్ ప్రహల్లాద, వైసిపి మండల నాయకుడు మురళిలు డిఐజి పిజె కళ్యాణిల దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికే పంచాయతీల్లో డబ్బులు లేక సర్పంచ్‌లు సతమతమవుతున్నారని కనీసం రిజిస్ట్రేషన్ చేసుకున్న ఖజానా పంచాయతీలకు వస్తే బాగుండునని ఆమెను కోరారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి నిలిచిపో యిన రిజిస్ట్రేషన్ ఖజానాను తక్షణమే విడుదల చేసి అభివృద్ధికి తోడ్పాటునందించాలని డిమాండ్ చేశారు.

## అనారోగ్యంతో గుండ్లకొండ మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి మృతి

**దేవనకొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మండలంలోని గుండ్లకొండ గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి(87) గురువారం అనారోగ్యంతో మృతిచెందాడు. తువ్వదొడ్డి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు ప్రేమనాథ్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డిలు పెద్దాయన సంజీవరెడ్డిల ద్వార పెద్దాయన మృతి విషయాన్ని తెలుసుకున్న మంత్రి గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు, మండల జడ్పిటిసి రామకృష్ణ, వైసిపి మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జునలు సంజీవరెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. గ్రామాభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేశారని ఆయన మృతి భాదాకరమన్నారు.

## పట్టణాన్ని సుందరీకరణగా చేయడమే లక్ష్యం




**నంద్యాల క్రైం, ఆగష్టు 18, ప్రభాతవార్త:** నూతనంగా ఏర్పడిన నంద్యాల జిల్లాల్లోని పట్టణ, గ్రామీణ రోడ్లను సుందరీకరణగా చేయడమే లక్ష్యమని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. అప్పటి తెదేపా పాలకులు రోడ్లను వేయిస్తామని చెప్పి ఇచ్చి గెలిచిన తరువాత పట్టించుకోలేదని అరోపించారు. గురువారం నంద్యాల పట్టణంలోని 5వ వార్డు నడిగడ్డలో రూ.15 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజి కాల్వలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాల పట్టణాన్ని అభివృద్ధివైపు నడిపించాలన్న ద్యేయంతో సిసిరోడ్లు, డ్రైనేజిని నిర్మించడం జరిగిందని ఎంతో కాలంగా అక్కడ ఉన్న ప్రజలు సిసి రోడ్లు, డ్రైనేజి లేక చాల ఇబ్బందులు పడేవారన్నారు. ఉప ఎన్నికల్లో తెదేపా నాయకులు అపద్దాల మాటలు చెప్పి గెలిచారన్నారు. ఐదు సంవత్సరాల పాటు రాష్ట్రంలో అపద్దాల పాలనను సాగించారని ధ్వజమెత్తారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌ఛైర్మన్ పాంషావలి, కౌన్సిలర్ హారీఫ్ నాయక్, మాజీ కౌన్సిలర్ చాంద్‌బి, వైసీపీ నాయకులు దేశం సుదాకర్‌రెడ్డి, వార్డు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రజలకు సేవలు చేస్తేనే మంచి గుర్తింపు-ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి

**మంత్రాలయం. ఆగస్టు 18, ప్రభాతవార్త:** సచివాలయ ఉద్యోగులు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ఉత్తమ సేవలు అందించినప్పుడే మంచి గుర్తింపు లభిస్తుందని ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలోని దుర్గారమణ కళ్యాణ మంటపంలో సచివాలయ ఉద్యోగుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన థ్యాంకయు సిఎం సర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి 1.34లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని చెప్పారు. ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశ ంతో సచివాలయాల ద్వారా ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈనెల 23న విద్యాసంస్థల బంద్

**ఆస్పరి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఈ నెల 23వ తేదీన విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆస్పరి కార్యదర్శులు రవి, ఈశ్వర్‌లు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సాంఘీక సంక్షేమ హాస్టళ్లలో 2018సంవత్సరం విడుదల చేసినటువంటి మెస్ బిల్లులే ఇప్పటికీ అమలు అవుతున్నాయని అయితే పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థులకు మెస్, కాస్మొటిక్ చార్జీలు పెంచి 2022సంవత్సరం నూతన మెస్ చార్జీల పట్టికను తక్షణమే అమలు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్నటువంటి టీచింగ్, నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. ఆగమేఘాల మీద తీసుకొస్తున్న ఎన్ఈపి 2020ని రద్దు చేసి 3,4,5 తరగతుల విలీనాన్ని తక్షణమే ఆపాలన్నారు. అలగే పాఠ్యపుస్తకాలు తక్షణమే పంపిణీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఆగస్టు 23న రా ష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## రైతుబజార్‌ను అభివృద్ది చేద్దాం

**పత్తికొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త :** రైతుబజారును అభివృద్ది చేద్దామని జెడిఎం నారాయణమూర్తి అన్నారు. గురువారం పట్టణంలోని రైతుబజార్‌లో లాటరీ పద్దతి ద్వార షాపులు, కౌంటర్లను అలర్ట్‌మెంట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుబజార్‌లోనే కూరగాయలు, ఆకుకూరల అమ్మకాలు జరుగుతున్నాయని తెలిపారు. రైతులందరు రైతుబజార్‌లోనే కూరగాయలు, ఆకుకూరలు క్రయ, విక్రయాలు జరపాలని సూచించారు. రైతుల ద్వార రైతుబజార్‌లోనే ప్రతిషాపును అలర్ట్‌మెంట్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు కార్యదర్శి కార్లెస్, సూపర్‌వైజర్ బీసన్న, మార్కెట్‌యార్డు సిబ్బంది రాము, గంగాధర్, భాషా, బాబు తదితరులు పాల్గొన్నారు.

## వీరత్వానికి ప్రతీక మతసామరస్యానికి వేదిక మొహరం

**తుగ్గలి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెండేకల్లు ఆర్ఎస్ గ్రామంలో పెద్దల సమక్షంలో మొహరం వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. హిందూ-ముస్లింలు సోదరభావంతో కులమత భేదం లేకుండ అత్యంత భక్తిశ్రద్దలతో మొహరం వేడుకలను జరుపుకుని తమ తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ధర్మం కోసం పోరాడేటప్పుడు ప్రాణం గురించి ఆలోచించకూడదని, ఎలాంటి త్యాగానికైనా సిద్దపడాలని ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మిన దర్మాన్ని వీడొద్దు అంటూ మొహరం మాసం హితబోధ చేస్తుందని వారు గుర్తుచేసుకున్నారు. ముస్లింలు విశ్వసించే హిజ్రీ క్యాలెండర్‌లో నూతన సంవత్సర ఆరంభ మాసమే మొహరం, ఇస్లాం మత ప్రధాన ప్రవక్త మహమ్మద్ సల్లాల్లాహు అలైవా సలాం మనవడైన ఇమామే హుసేన్ ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులు ఈ నెలలో వీరమరణం పొందారని అందుకని వారి వీరత్వాన్ని స్మరిస్తూ వారి పేర్లతో పీర్లను ప్రతిష్టిస్తారని దీంతో అత్యంత భక్తిశ్రద్దలతో ప్రత్యేక ప్రార్థనలు సంప్రదాయ బద్దంగా చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లాలుసాహెబ్, చాంద్‌భాషా, రామాంజనే యులు, నాగరాజు, బాలాజీ, దుబ్బరాముడు, సూరిరెడ్డి, గోరంట్లతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు18, ప్రభాతవార్త :** లోక కలా ్యణంకోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణం లోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది .కాగా దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది. ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయసా ్వమివారికి పంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్దరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే ్వరూపములో దత్తాత్రేయునీగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయలవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## వాహనాలు తనిఖీ

**మద్దికెర, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో గురువారం ఎస్ఐ నాగేంద్రప్రసాద్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పలు వాహనాలు తనిఖీ చేసి రికార్డులు సరిగా లేనివారికి జరిమానా విధించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డుపై ప్రయాణించే ప్రతి ద్విచక్ర వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని తెలిపారు. నాలుగు చక్రాల వాహనాలు, భారీ వాహనాలు ఎలాంటి అనుమతులు లేకుండ ప్రజా రవాణా, సరుకు రవాణా చేయరాదని తెలిపారు. డ్రైవర్‌కు లైసెన్స్, వాహనానికి రిజిస్ట్రేషన్, దృవీకరణ పత్రాలతో పాటు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అలాకాకుండ ఇష్టానుసారంగా ప్రయాణం సాగిస్తే అలాంటి వారికి జరిమానా విధించడం జరుగుతుందన్నారు.

## ఘనంగా బిడిఎస్ఎఫ్ఐ 23వ ఆవిర్బావ దినోత్సవం

**ఆదోని, ఆగస్టు 18, ప్రభాతవార్త :** రెండు తెలుగు రాష్ట్రాల్లో బిడిఎస్ఎఫ్ విద్యార్థి సంఘం ఏర్పాటు చేసి దాదాపు 23సం॥లు కావడంతో రాష్ట్ర కన్వినర్ గడల రమేష్ గురువారం పట్టణంలోని స్థానిక సాయి కాలేజీలో బిడిఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలను విద్యార్థులకు సుదీర్ఘంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరన్న ఆశయ స్పూర్తితో రానున్న కాలంలో విద్యారంగ సమస్యలపై పోరాటం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం 3,4,5 తరగతులను విలీనం చేసి విద్యావ్యవస్థను పూర్తిగా నాశనం చేసిందన్నారు. ఇకనైనా తాము తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఆయన హెచ్చరించారు. లేనిపక్షంలో పెద్దఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిడిఎస్ఎఫ్ నగర నాయకులు పవన్, యుగంధర్, సాయి, మధు, ఇందు, వైష్ణవి, ప్రణీత, రబియా తదితర నాయకులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డుకు భూమిపూజ పనులు ప్రారంభం

**దేవనకొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని మాలవీధిలో జడ్పిటిసి రూ.5లక్షల నిధులతో మంజూరైన సిసి రోడ్డుకు మండల జడ్పిటిసి రామకృష్ణ(కిట్టు), వైసిపి మండల కన్వినర్ కప్పట్రాళ్ల మల్లికార్జున, వైసిపి మండల సీనియర్ నాయకులు కందనాతి రంగన్న, మద్దికెర అంజిలు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి రామకృష్ణ మాట్లాడుతూ సిసి రోడ్డు సౌకర్యం లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తమ దృష్టికి తీసుకురావడంతో సిసి రోడ్డు మంజూరు చేసి సిసిరోడ్డు వేయడం జరిగిందన్నారు.

## జాతీయ స్థాయి చిత్రలేఖనంలో దేశెట్టికి అవార్డులు

**నందికొట్కూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త:** ఈ నెల 14న తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూరులో కస్తూరి శ్రీనివాసన్ ఆర్ట్ గ్యాలరీ వారు నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనంల పోటీలో నందికొట్కూరు చిత్రకారుడు దేశెట్టి శ్రీనువాసులుకు రెండు జాతీయ అవార్డ్స్, ఆచార్య పురస్కారం మరియు బెస్ట్ ప్రజెంటేన్స్ వార్డు సాధించారు. మరియు శ్రీను అర్ట్స్ అకాడమీ చిన్నారులు జూనియర్స్ విభాగంలో జి.సృజనసాయి, ఏ.భవ్యశ్రీ, అలాగే సీనియర్స్ విభాగంలో దేశెట్టి రేవతి, సురేష్‌లు చిత్రలేఖనంలో సర్టిఫికెట్స్ మెడల్స్‌ను ఎస్.సౌమ్య, డాక్టర్.జె.జయలలిత యూనివర్శిటీ వైస్ చాన్సలర్ విజేతలకు అవార్డులు అందజేశారు.

## పాఠశాలను తనిఖీ చేసిన యం.పి.డి.ఓ.

**నందికొట్కూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త:** పట్టణంలోని సుబ్బారావుపేటలోని మండల పరిషత్ ఎలిమెంటరీ పాఠశాలను మండల అభివృద్ధి అధికారి యం.శోభారాణి అకస్మిక తనిఖీ చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె రికార్డులను, విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఆలాగే పాఠశాలలో పూర్తి శిథిలావస్తకు చేరుకున్న రెండు గదులను ఆమె పరిశీలించారు. విద్యార్థులను అక్కడ కూర్చోపెట్టవద్దని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయుడికి తెలిపారు.

## సామాజిక సేవలో యువత ముందుండాలి : ఎమ్మెల్యే సుధాకర్

**గూడూరు, ఆగష్టు18, ప్రభాతవార్త:** సామాజిక సేవలో యువత ముందుండి గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జే సుధాకర్ స్పష్టం చేశారు. గురువారం మండలంలోని చనుగొండ్ల గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించి గ్రామానికి చెందిన వైసీపి యువనేత రాణారెడ్డి పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొని ఎమ్మెల్యే చేతుల మీదుగా పేద మహిళలకు చీరులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపి ప్రభుత్వంలో యువతకు మంచి గుర్తింపు ఉందని అందుకఇుగునంగా యువత సామాజిక సేవలో పాలుపంచుకోవడవం శుభపరిణామమని వారు అన్నారు. కర్నూలు జెడ్పిటీసి ప్రసన్నకు మార్, సి బెలగల్ జెడ్పిటీసి గిరిజోన్, కోడుమూరు అదుగుల రాజశేఖర్‌రెడ్డి, మహేశ్వరెడ్డి, కుమార్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బలరాం తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపల్‌గా జి బలరాముడు

**సి బెలగల్, ఆగష్టు, 18, ప్రభాతవార్త:** జి బెలగల్ మండలం గురుకుల పాఠశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్‌గా జి బలరాం గురువారం బాధ్యతలు స్వీకరించారు. స్థానికంగా విధులు నిర్వహిస్తున్న మనోహర్ పదవి విరమణ పొందడంతో కడప జిల్లా చిన్న చౌక్ మండలలోని గురుకుల పాఠశాలలో పని చేస్తున్న జి బలరాముడును సి బెలగల్ మండలం గురుకుల పాఠశాలకు బదిలిపై ఉత్తర్వులు రావడంతో భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమ శిక్షణతో మెలిగి మంచి ప్రతిభ సాధించాలని విద్యార్థులను కోరారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్సిపల్‌కు శాలువ కప్పి పూలామాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక

**తుగ్గలి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలిలో డివైఎఫ్ఐ మండల జనరల్ బాడీ సమావేశం డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేష్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. డివైఎఫ్ఐ మండల అధ్యక్షునిగా మమిళ్లకుంట సలింద్ర ఎల్లప్ప యాదవ్, కార్యదర్శిగా శేఖర్, ఉపాధ్యక్షు లుగా అశోక్‌వర్ధన్‌లను కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేష్ మాట్లాడుతూ సెప్టెంబరు మాసంలో 17,18,19వ తేదీల్లో కర్నూలు పట్టణంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. డివైఎఫ్ఐ నూతన కమిటీ ఎంపికైన సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి శ్రీరాములు, జిల్లా నాయ కులు రంగారెడ్డి, రైతు సంఘం మండల అధ్యక్షుడు రంగరాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 20న లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణోత్సవం

**మద్దికెర, ఆగస్టు 18, ప్రభాతవార్త :** ప్రసిద్ది పుణ్యక్షేత్రమైన కసాపురంలో ఈ నెల 20వ తేదీన లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు టిపిఆర్ చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ తలారి పరుశురాముడు, తలారి శకుంతల తెలిపారు. ఇటు కర్నూలు..అటు అనంతపురం..సరిహద్దు ప్రాంతంలో ఉన్న కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవాలయ సమీపంలో నూతనంగా శ్రీ లక్ష్మీ నారాయణస్వామి రాతి దేవాలయ నిర్మాణ పనులు చేపట్టి ఏడాది కావడంతో గురువారం మద్దికెర, గుంతకల్ విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కసాపురంకు ఎంతో పేరుప్రఖ్యాతలు ఉన్నాయని ఆంజనేయస్వామి ఆశీస్సులతో ఆలయ వ్యవస్థాపకులు, ధర్మకర్త అయిన తలారి పరుశురాముడు స్వతాహగా దాదాపు అరఎకర స్థలంలో శ్రీ లక్ష్మీ నారాయణస్వామి దేవాలయ నిర్మాణం చేపట్టామన్నారు. ఇందులో భాగంగా 19న శుక్రవారం క్రిష్టాష్టమిని పురస్కరించుకుని మధ్యాహ్నం 2గంటలకు గణపతి హోమం, మహ మండపం లక్ష్మీనారాయణ స్వామి హోమం, 20న శనివారం ఉదయం 10గంటలకు లక్ష్మీనారాయణ స్వామి కళ్యాణమహోత్సవంతో పాటు హనుమాన్ చాలిసా, 108పారాయణాలు, దాదాపు 10వేల మందికి అన్నదాన కార్యక్రమాలు ఉంటాయని వారు తెలిపారు. ఇటు మద్దికెర దోశలొడికి గ్రామాల రోడ్డుకు మద్యలో ఈ రాతి దేవాలయ నిర్మాణం చేపట్టామన్నారు. అందువల్ల శ్రావణమాసం శనివారం చివరిరోజు కావడంతో ఆంజనేయస్వామి దర్శనం కోసం వచ్చే భక్తులు లక్ష్మీనారాయణ స్వామి దేవాలయాన్ని సందర్శించి తీర్థప్రసాదాలు పొందాలన్నారు. స్వామి వారి కళ్యాణ మహోత్స వానికి రాష్ట్ర మంత్రి గుమ్మనూరు జయరాం, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, గుంతకల్ శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి, మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు, గుంతకల్ మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేందర్‌గౌడ్‌తో పాటు పలువురు వస్తున్నారని ఇందులో చిన్నారులచే సాంస్కృతిక కార్యక్రమాలు, కూచిపూడి, భరత నాట్యం ఉంటాయన్నారు. అందువల్ల రెండు జిల్లాల భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తలారి రామ్‌చరణ్ తేజ, లక్ష్మి, నారాయణస్వామి, ట్రస్టు మెంబర్లు చలపతి, కొండయ్య, రాముడు, నాగేంద్రప్రసాద్, లక్ష్మికాంత్, రాజారావు, మల్లికార్జునశాస్త్రి, మునీశ్వర తదితరులున్నారు.

## నూతన కమిటీ ఎన్నిక

**హాలహర్వి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హాలహర్విలో గురువారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్-బాబూజగ్జీవన్ రామ్ వెల్ఫేర్ అసిస్టెంట్ ఇండియా పత్తికొండ డివిజన్ అధ్యక్షుడు పరగొండ జ్యోజి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా కె హుసేన్, ఉపాధ్యక్షుడుగా రవి, ఆలూరు ప్రధాన కార్యదర్శిగా రాజప్ప, మహిళా కార్యదర్శిగా గంగమ్మ, మహిళా ఉపాధ్యక్షురాలుగా ఈశ్వరమ్మ, కోశాధికారిగా సోమప్ప, ఉప కోశాధికారిగా ఎం గాదిలింగప్పలతో పాటు మరో 30మంది సభ్యులతో నూతన కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ముఖ్యఉద్దేశ్యం బిఆర్ అంబేద్కర్-జగ్జీవన్ రామ్ ఆశయాల మేరకు ప్రతి దళితుడు ఉన్నత స్థాయిలో ఉండడమేనన్నారు. ఆయా గ్రామాల్లో దళితులకు ఉన్న సమస్యలను అధ్యక్షులు తెలుసుకుని వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక కార్యదర్శి సెక్రటరీ ఈరన్న, మహిళా ఉపాధ్యక్షురాలు పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ ప్రైమ్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు

**ఆస్పరి, ఆగస్టు 18, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరిలోని నారాయణ ప్రైమ్ స్కూల్‌లో కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్ నరేష్ ఆచారి మాట్లాడుతూ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు జరపడం చాలా సంతోషంగా ఉందన్నారు. పురాణాల ప్రకారం, విష్ణువుకు సంబంధించిన దశావతారాల్లో శ్రీ కృష్ణావతారానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఎందుకంటే కృష్ణుడే భగవద్గీతను భోదించి మనందరికి దారి చూపాడన్నారు. అంతేకాదు తన చిన్నతనంలో అల్లరి చేష్టలతోనూ జీవిత పరమార్థాన్ని చెప్పాడని చాలామంది నమ్ముతారని కన్నయ్య వెన్న దొంగగా అందరి మనసులను కొల్లగొట్టేశాడన్నారు. గోపబాలుడిగా, సోదరుడిగా, అసురసంహారిగా, ధర్మ సంరక్షకుడిగా ఎన్నో కీలకమైన పాత్రలను పోషించాడన్నారు. అయితే కృష్ణుని లీలన్నీ లోక కళ్యాణం కోసమేనని పెద్దలు చెప్పారని వారి మార్గంలో విద్యార్థులు నడవాలని ఆ కృష్ణ కరుణ అందరిపై ఉండాలని కోరారు. కృష్ణాష్టమిని పురస్కరించుకుని చిన్నారులు కృష్ణుడు, గోపికల వేషాధారణ వేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రామకృష్ణ, డైరెక్టర్ దీప్తి, అకాడమిక్ డీన్ సతీష్‌కుమార్, ఉపాధ్యాయులు అరుణ, శ్రీ లేఖ, అనిత, గంగమ్మ, రేష్మ, నారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడి సెంటర్‌కు మౌలిక వసతులు కల్పించాలి

**ఆదోని రూరల్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** అంగన్‌వాడి సెంటర్‌కు మౌలిక వసతులు కల్పించాలని కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బి తిక్కప్ప, కెవిపిఎస్ మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మన్నలు డిమాండ్ చేశారు. కెవిపిఎస్ ఆధ్వర్యంలో గురువారం మండల పరిధిలోని పెద్దహరివాణం గ్రామంలో అంగన్‌వాడి స్కూల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా పెద్దహరివాణం గ్రామంలో 6వ సెంటర్ అంగన్‌వాడి స్కూల్‌లో మౌలిక వసతులు లేక పిల్లలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. అంగన్‌వాడి సెంటర్‌లో మరుగుదొడ్ల రూములు ఉన్నాయి కానీ ఆ రూములకు డోర్లు లేక బయటివారు మరుగుదొడ్లు ఉపయోగించుకుంటున్నారన్నారు. దీంతో దుర్వాసన వెదజల్లి పిల్లలు అనారోగ్యాల బారిన పడే అవకాశం ఉందని కావున అంగన్‌వాడి సెంటర్‌లో మౌలిక వసతులు కల్పించా లని డిమాండ్ చేశారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు - డిఎల్‌పిఓ నూర్జహాన్

**హొళగుంద, ఆగస్టు 18, ప్రభాతవార్త :** తమ విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డిఎల్‌పిఓ నూర్జహాన్ అన్నారు. బుధవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ త్రాగునీరు, వీధిలైట్లు, మురికి కాలువలు, తడి చెత్త, పొడి చెత్త ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసి మెరుగైన సేవలు అందించాలని మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, సర్పంచ్ చలవాది రంగమ్మ తనయుడు పంపాపతిలకు సూచించారు. అనంతరం ఆమె రికార్డులను పరిశీలించారు. ఇంటి పన్ను, నీటి పన్ను, చెత్తపన్ను రికవరీ చేయాలన్నారు.

## హంద్రీనీవా ద్వార సాగునీరు విడుదల చేయాలి

**దేవనకొండ, ఆగస్టు 18, ప్రభాతవార్త :** పందికోన రిజర్వాయర్ కుడికాలువ నుండి దేవనకొండ మండల రైతులకు సాగునీరు వెంటనే విడుదల చేయాలని టిడిపి మండల కన్వినర్ విజయభాస్కర్‌గౌడ్ డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులు పండించిన పంటలు నష్టపోయే పరిస్థితులు ఉన్నాయని పంటలు ఎండిపోకముందే సాగునీరు అందివ్వాలని లేకపోతే రైతుల పక్షాన దేవనకొండ మండల టిడిపి పార్టీ పోరాడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉచ్చీరప్ప, బడిగింజల రంగన్న, రామారావునాయుడు, వీరేష్, మల్లయ్య, మలకన్న, నాగరాజుగౌడ్, రాజశేఖర్ గౌడ్, డీలర్ బండ్లయ్య, మాల బండ్లయ్య, రాజాసాహెబ్, మస్తాన్ తదితరులున్నారు.

## కనీస వసతులకు నోచుకోని కొణిదేల వసతి గృహం

**నందికొట్కూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొణిదేల గ్రామంలోని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో కనీస వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుగుదేశం పార్టీ అనుభంధ విభాగం టి.యస్.యస్.యఫ్.నాయకులు ఆరోపించారు. గురువారం టియస్‌యస్‌యఫ్ తాలుకా అధ్యక్షులు జీవన్ ఆధ్వర్యంలో వసతిగృహాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు దాదాపు 40 సంవత్సరాల చరిత్ర కలిగిన వసతి గృహంలో గతంలో 250 మంది వరకు విద్యార్థులు ఉండే వారని నేడు ప్రభుత్వం వసతి గృహాలను పట్టించుకోక పోవడం వలన 40 నుండి 60లోపే విద్యార్థులు ఉన్నారని వారికి కూడ ప్రభుత్వం ఇచ్చే ట్రంకు పెట్టెలు, బెడ్‌షీట్స్ ఇంత వరకు ఇవ్వలేదన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి వసతి గృహంలో నీటి ఎద్దడి, బాత్‌రూములు మరమ్మత్తులు చేయాలని లేని పక్షంలో ఆంధోళన తీవ్రతరం చేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి ఎస్.షాకీర్, శ్రీను, మౌలాలి, బాషా పాల్గొన్నారు.

## ప్రారంభమైన శ్రీకృష్ణ విగ్రహ ప్రతిష్ట వేడుకలు

**బెలుం(కొలిమిగుండ్ల), ఆగష్టు 18, ప్రభాతవార్త :** మండలంలోని బెలుం గ్రామంలో జగద్గురు శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్ట వేడుకలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. శ్రీమన్నారాయణ గురుపీఠం ఆవరణంలో నిర్వాహకులు బాచం ఈశ్వరరెడ్డి, వెంకట శివారెడ్డి, వెంకట రవీంద్రారెడ్డి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య ప్రతిష్ట వేడుకలు ప్రారంభించారు. గణపతి హోమము, సామూహిక నామజపము, విగ్రహ ప్రాణప్రతిష్ట పూర్ణాహుతి తదితర పూజా కార్యక్రమాలను వేద పండితులు అలూరు రాఘవేంద్రప్రసాద్ అధ్వర్యంలో ఋత్వికులు నిర్వాహించారు. ఈసందర్భంగా టిడిపి సీనియర్ నేత ఐవి పక్కీరారెడ్డి ప్రతిష్ట వేడుకల్లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## నాగార్జున విద్యానిలయంలో కృష్ణాష్టమి వేడుకలు

**కోడుమూరు, ఆగష్టు 18, ప్రభాతవార్త :** పట్టణంలోని నాగార్జున విద్యానిలయంలో గురువారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ-విద్యార్థులు శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీ కృష్ణ , గోపికల వేషధారణలతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. అలాగే ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్లు ఎద్దుల సూర్యారెడ్డి, ఎద్దుల సత్యారెడ్డిలు మాట్లాడుతూ పండుగలు భారతీయ సంస్కృతి-సాంప్రదాయాలకు నిలువుటద్దమన్నారు. అన్ని పండుగలను కుల మతాలకతీతంగా జరుపుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ యశస్విని, పాఠశాల ప్రిన్సిపాల్ నాగార్జునయాదవ్, నిర్వహణాధికారి సురేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

